క్లుప్తంగా

టీటీడీ చైర్మన్‌కు సన్మానం



టీటీడీ చైర్మన్ భూమనను అభినందిస్తున్న ఆప్మాట్ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డిని శనివారం ఆప్కాట్ ప్రతినిధులు ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, పీఏసీ మల్లెల ఝాన్సీరాణి ఎమ్మెల్యే నివాసంలో కలిశారు. జ్ఞాపిక అందజేసి అభినందించారు.

ర్యాగింగ్‌పై అవగాహన

తిరుపతి తుడా: ఎస్వీ మెడికల్ కళాశాల భువన విజయం ఆడిటోరియంలో శనివారం వైద్య విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవగాహన కల్పించారు. ఇందులో తిరుపతి జిల్లా రెండో అదనపు సివిల్ జడ్జి పి.కోటేశ్వరరావు మాట్లాడారు. ప్రతి విద్యాసంస్థలోనూ యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. విద్యాసంస్థల్లో తలెత్తే ఎలాంటి విషయాలనైనా యాంటీ ర్యాగింగ్ కమిటీ వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ముందుంటుందని తెలిపారు.

వినాయక విగ్రహాల పంపిణీ



తిరుపతి మంగళం: వినాయచవితి పండుగ సందర్భంగా శనివారం మంగళం, సప్తగిరినగర్, రణదీర్‌పురం, తిరుమలనగర్ పంచాయతీలలోని ప్రజలకు వినాయక విగ్రహాలను ఉపసర్పంచ్ అశోక్‌రెడ్డి, అధ్యక్షులు మహ్మద్‌ఖాశీమ్ ఉచితంగా అందించారు. పంచాయతీ కార్యదర్శి విజయభాస్కర్, వార్డు మెంబర్లు మురగేష్, మహేశ్వరరెడ్డి, నాయకులు మల్లెల నాగరాజు, భాస్కర్‌రెడ్డి, దేవరాజులు, సురేంద్రరెడ్డి, రమేష్, పిఆర్‌వో చందు పాల్గొన్నారు.

గంగమ్మ సేవలో సౌత్ గోవా జిల్లా కలెక్టర్

తిరుపతి కల్చరల్: తాతయ్యగుంట గంగమ్మను శనివారం సౌత్ గోవా జిల్లా కలెక్టర్ అశ్విక్ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ కట్టా గోపీయాదవ్, ఈవో ఎం.మునిక్రిష్ణయ్య స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. వారు మాట్లా డుతూ మే నెలలో వైభవంగా నిర్వహించిన జాతరను పత్రికలు, సోషల్ మీడియాలో చూసి ముగ్ధుడై ఆలయానికి వచ్చినట్టు తెలిపారు. జాతర నిర్వహణ అద్భుతంగా చేపట్టారని ఎమ్మెల్యే భూమనకు అభినందలు తెలిపారు. వచ్చే ఏడాది అమ్మవారి జాతరలో పాల్గొంటానన్నారు.

సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

- ఏర్పాట్ల పరిశీలన, పలు సూచనలు
- టీటీడీ చైర్మన్ కరుణాకరరెడ్డి



అధికారులకు సూచనలు చేస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి తుడా: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తిరుపతి పర్యటనకు పటిష్ట చర్యలు చేపట్టాలని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆయన శనివారం స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ డి.హరిత, మున్సిపల్ ఇంజినీర్లతో కలిసి శ్రీనివాస సేతు, గంగమ్మ ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీనివాస సేతు ప్రారంభోత్సవం నేపథ్యంలో ఎక్కడా పొరబాట్లకు తావులేకుండా చూడాలని స్మార్ట్ సిటీ ఎండీ హరితకు సూచించారు. తాతయ్యగుంట గంగమ్మను సీఎం దర్శించుకోనున్నారని, ఆలయంలో ఏర్పాట్లు చేయాలని చెప్పారు. దారి పొడవునా స్వాగత తోరణాలు ఉండేలా చూడాలన్నారు. శతాబ్దాల క్రితం శ్రీ తాతయ్య గుంట గంగమ్మను దర్శించి అనంతరం భక్తులు తిరుమలకు వెళ్లి శ్రీవారిని దర్శించుకునే సంప్రదాయం ఉండేదన్నారు. గత ఏడాది నుంచి ఆ సంప్రదాయాన్ని సీఎం కొనసాగించడం శుభపరిణామమన్నారు. గత ఏడాదిలాగే ఈసారి కూడా ముఖ్యమంత్రి తిరుపతి గ్రామ దేవత గంగమ్మను దర్శించుకుని తరువాత తిరుమలకు వెళ్లి శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారని తెలిపారు. టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం కూడా సోమవారం మార్కెట్ యార్డు సమీపంలోని శ్రీనివాస సేతు ప్రారంభోత్సవ ప్రాంతంలోనే ఉంటుందన్నారు. ఎస్ఈ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువఅన్వేష్, ఆప్కాస్ ప్రతినిధి స్వామి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనపై సమీక్ష



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ

తిరుపతి అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ నెల 18, 19 తేదీల్లో తిరుపతి పర్యటించనున్నారని, పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. ఆయన శనివారం తిరుపతిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ సీఎం తిరుపతి తాతయ్య గుంట గంగమ్మను దర్శించుకుని, పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 3.15 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని తిరిగి తిరుపతికి వచ్చి 3.50కి శ్రీనివాస సేతు, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల హాస్టల్ భవనాల ప్రారంభిస్తారని, టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయింపు పత్రాల పంపిణీ చేస్తారని వెల్లడించారు. సాయంత్రం 4.30 గంటలకు తాతయ్య గుంట గంగమ్మను దర్శించుకుని, 5.40 గంటలకు తిరుమల వెళతారని చెప్పారు. వకుళమాత, రచన అతిథి గృహాలను ప్రారంభించి పద్మావతి అతిథి గృహానికి చేరుకుంటారని చెప్పారు. రాత్రి 7.45 గంటలకు బేడీ ఆంజనేయస్వామిని దర్శించుకుని, శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించి రాత్రి పద్మావతి అతిథి గృహంలోబస చేస్తారని తెలిపారు. 19వ తేదీ ఉదయం శ్రీవారిని దర్శించుకుని రేణిగుంట విమానాశ్రయం చేరుకుని ఉదయం 9.00 గంటలకు ఓర్వకల్ విమానాశ్రయానికి వెళతారని తెలిపారు. అనంతరం జేసీ ముఖ్యమంత్రి పర్యటన సాగే రహదారులు, ప్రదేశాలను పరిశీలించారు. ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోదండరామిరెడ్డి, డీఆర్వో పెంచల కిషోర్, మున్సిపల్ కార్పొరేషన్‌కమిషనర్ హరిత, ఆర్డీఓ కనక నరసారెడ్డి, రామారావు, ఎయిర్‌పోర్టు సీఎస్ఓ రాజశేఖర్ రెడ్డి, ఏఎస్పీ కులశేఖర్, డీఎస్పీలు భవ్యశ్రీ, గిరిధర్, రవీంద్రరెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి చెన్నయ్య, డీఎంహెచ్ఓ శ్రీహరి, జిల్లా ఆర్ అండ్‌బీ అధికారి సుధాకర్‌రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య పాల్గొన్నారు.

తిరుపతి ప్రజల రుణం తీర్చుకునేలా అభివృద్ధి



పనులను పరిశీలిస్తున్న భూమన అభినయ్ రెడ్డి

తిరుపతి తుడా: తిరుపతి నగర ప్రజల రుణం తీర్చుకునేలా అభివృద్ధిని చేసి చూపిస్తున్నామని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. ఆయన శనివారం చెన్నారెడ్డి కాలనీ మెయిన్ రోడ్డు నుంచి ఇస్కాన్ రోడ్డు కలుపుతూ చేపట్టిన రోడ్డు పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు అభివృద్ధిలో ఎక్కడా ఎవరికీ ఎలాంటి నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. టీటీడీ అధికారులను ఒప్పించి స్థలాన్ని సేకరించామన్నారు. చిన్నారెడ్డి కాలనీ శ్మశానం మీదుగా ఈ రోడ్డు అందుబాటులోకి రానుందన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లతో పాటు నగరంలోని రోడ్ల అభివృద్ధి పనులను విస్తృతంగా చేపట్టామన్నారు. నాయకులు బొగ్గుల వెంకటేష్, శ్యామల, అరుణ్ కుమార్, వంశీ, నరసింహులు, మాస్టర్ ప్లాన్ రోడ్ల పొలిటికల్ సమన్వయ కర్త పులికంటి గోపినాథ్ రెడ్డి, డి ఈ విజయ్ కుమార్, టౌన్ ప్లానింగ్ బాల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాల అభివృద్ధికి కృషి

తిరుపతి సిటీ: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ(ఆంగ్రూ) బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యులు మల్లికార్జున్‌రెడ్డి, బి.మురళీధర్ రెడ్డి, బి.శ్రీనివాసులురెడ్డి శనివారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో పర్యటించారు. పలు విభాగాలను పరిశీలించి శాస్త్రవేత్తలు, నాన్ టీచింగ్ సిబ్బందితో సమావేశమయ్యారు. బోర్డు సభ్యులు మాట్లాడుతూ ఇదే విశ్వవిద్యాలయం నుంచి తాము పట్టభద్రులమయ్యామని, ప్రస్తుతం బోర్డు సభ్యులుగా ఇక్కడి కి రావడం సంతోషంగా ఉందన్నారు. వర్సిటీ అభివృద్ధి, కళాశాలలో శాస్త్ర సాంకేతిక అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. అనంతరం వ్యవసాయ కళాశాలను సందర్శించి వర్సిటీలోని వివిధ విభాగాల డీన్లు, అధ్యాపకులతో చర్చించారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పటిష్ట భద్రత



భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి

తిరుమల: శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టామని డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఆయన శనివారం రాత్రి అనంతపురం రేంజి డీఐజీ, ఎస్పీ పరమేశ్వరరెడ్డితో కలిసి తిరుమల మాడవీధుల్లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 26వ తేదీ వరకు జరిగే శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో గరుడోత్సవం రోజున 4 నుంచి 5 లక్షల మంది శ్రీవారిని దర్శించుకునే అవకాశం ఉందన్నారు. 3,782 మందితో పటిష్ట భద్రతా ఏర్పాటు చేపట్టామని చెప్పారు. బ్రహ్మోత్సవాల్లో 2,622 మంది, గరుడసేవ రోజున అదనంగా మరో 1,160 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గరుడసేవరోజున తిరుమలకు బైక్‌లను 21వ తేదీ మధ్యాహ్నం నుంచే అనుమతించబోమని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం 10 పోలీస్ సబ్ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటుచేశామన్నారు. బ్రహ్మోత్సవాల్లో నేరాల నియంత్రణకు 220 మందితో క్రైమ్ పార్టీ అధికారులను నియమించామన్నారు. డీఐజీ రవికుమార్, తిరుమల అదనపు డీఎస్పీ మునిరామయ్య పాల్గొన్నారు.

తిరుపతి రైల్వే స్టేషన్‌లో..

తిరుపతి అర్బన్: బ్రహోత్సవాల్లో అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని రైల్వే విభాగం గుంతకల్లు డివిజన్ ఎస్పీ కే.చౌడేశ్వరి ఆదేశించారు. ఆమె సోమవారం తిరుపతి రైల్వే స్టేషన్‌లో అధికారులతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ చోరీలు, ప్రమాదాలు జరగకుండా చూడడంతోపాటు తప్పినపోయిన వారిని రక్షించడంపై కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. డీఎస్ఆర్‌పీ షాను, తిరుపతి జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ హేమసుందర రావు, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, రేణిగుంట జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ దేవేంద్రకుమార్, కడప జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ నాగార్జున పాల్గొన్నారు.

ఎస్పీడీసీఎల్ సీజీఎంగా రమణాదేవి



తిరుపతి రూరల్: తిరుపతి సర్కిల్ డీపీఈ విభాగం సూపరింటెండింగ్ ఇంజినీరు కుమారి రమణాదేవి ఎస్పీడీసీఎల్ హెచ్‌ఆర్‌డీ విభాగం చీఫ్ జనరల్ మేనేజర్‌గా ఉద్యోగోన్నతి పొందారు. శనివారం ఈ మేరకు సీఎండీ సంతోషరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రమణాదేవికి పలువురు అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఓజోన్ పొరతోనే మానవాళి మనుగడ

తిరుపతి ఎడ్యుకేషన్: ఓజోన్ పొర సంరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యమని, ఓజోన్ పొరను సంరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఎస్వీ జూనియర్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వై.గంగాధర్‌రావు తెలిపారు. అంతర్జాతీయ ఓజోన్ పొర పరిక్షణ దినోత్సవాన్ని శనివారం డి.అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఇసుక డంప్ స్వాధీనం

చంద్రగిరి: మండలంలోని పాతకానంబట్ల గ్రామ శివారుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 60 టన్నుల ఇసుక డంప్‌ను ఎస్ఈబీ అధికారులు సీజ్ చేశారు. అనంతరం ఎస్ఈబీ సీఐ లీలారాణి, ఇంటలిజెన్స్ సీఐ ప్రవీణ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఘనంగా ఎంఎస్ సుబ్బలక్ష్మి జయంతి

తిరుపతి సిటీ: భారతరత్న ఎంఎస్ సుబ్బలక్ష్మి జయంతి సందర్భంగా శనివారం మహిళా వర్సిటీ సంగీత, నృత్య లలిత కళల విభాగం ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. వీసీ భారతి, రిజిస్ట్రార్ రజిని, డీన్ అనురాధ, ఆర్ఎన్ఎస్ శైలేశ్వరి, హిమబిందు పాల్గొన్నారు

తేనె మంచు పురుగు నివారణతో మామిడిలో అధిక దిగుబడి

చంద్రగిరి: తేనె మంచు పురుగును నివారించడం ద్వారా మామిడి పూత బాగా వచ్చి అధిక దిగుబడి వస్తుందని మండల ఉద్యానశాఖ అధికారిణి శైలజ తెలిపారు. ఆమె శనివారం మొండి కాలువ, పనబాకం, భీమవరం, రంగంపేట, శేషాపురంలోని మామిడి తోటలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ చిగురు దశలో తేనెమంచు పురుగు ఎక్కువగా ఆశిస్తుందని, దీని నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.

పోలింగ్ బూత్‌లలో సౌకర్యాల కల్పన

చంద్రగిరి: పోలింగ్ బూత్‌లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని తహసీల్దార్ శిరీష అధికారులను ఆదేశించారు. ఆమె శనివారం మండలంలోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. డీటీ మోహన్ రెడ్డి, వీఆర్‌ఓ విజయ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎన్‌బీఏ నివేదికపై నేడు సమీక్ష

తిరుపతి సిటీ: నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిడేషన్ కమిటీ శనివారం ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాలలోని పలు విభాగాలను పరిశీలించింది. ఢిల్లీ టెక్నలాజికల్ యూనివర్సిటీ వీసీ శర్మ ఆధ్వర్యంలో పది మంది సభ్యుల కమిటీ సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, మెకానిక్ విభాగాలను రెండు రోజులుగా క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులు, అధ్యాపకులతో చర్చించింది. ఆదివారం జరిగే సమీక్షా సమావేశంలో కళాశాలలో కమిటీ పరిశీలించిన అంశాలపై చర్చించనుంది. ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ దామోదర్‌రెడ్డి, ప్రొఫెసర్ వెంకట్రామయ్య, అధికారులు పాల్గొన్నారు.

కోఆపరేటివ్ స్టోర్ ప్రారంభం

తిరుపతి సిటీ: స్థానిక పద్మావతి మహిళా యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన నూతన కన్జూమర్ కోఆపరేటివ్ స్టోర్‌ను శనివారం వీసీ భారతి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది సౌకర్యార్థం స్టోర్‌ను ప్రారంభించామన్నారు. రిజిస్ట్రార్ రజిని, డీన్ అనురాధ, స్టోర్ చైర్మన్ వి.నిర్మల, సెక్రటెరీ సునీత, ట్రెజరర్ నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో వైద్య శిబిరం

తిరుపతి అర్బన్: తిరుపతి రైల్వే స్టేషన్‌లో ఉద్యోగులు, ప్రయాణికుల కోసమే డాక్టర్ కేర్ హోమియోపతి ఆస్పత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తిరుపతి రైల్వేస్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ శిబిరాన్ని ప్రారంభించారు. రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ రత్ననాయక్, డాక్టర్ కేర్ హోమియోపతి డాక్టర్ అఫ్జల్, మేనేజర్ అనిల్ కుమార్, ఫార్మసిస్ట్ పద్మావతి పాల్గొన్నారు.

18న కోర్టులకు సెలవు

తిరుపతి లీగల్: ఈనెల 18వ తేదీన వినాయక చవితిని పురస్కరించుకుని రాష్ట్రంలోని అన్ని కోర్టులకు సెలవు ప్రకటిస్తూ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఇది వరలో ఈ నెల 19వ తేదీన సెలవు దినంగా రాష్ట్ర హైకోర్టు ప్రకటించింది. దీన్ని 18వ తేదీకి మారుస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

21 మందికి ఉద్యోగాలు

తిరుపతి సిటీ: ఎస్వీ యూనివర్సిటీ ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. ఇందులో నాలుగు ఎంఎన్‌సీ కంపెనీల ప్రతినిధులు పాల్గొని సుమారు 21 మందికి ఉద్యోగాలు కల్పించారు. అనంతరం వారికి అపాయింట్‌మెంట్ పత్రాలను అందించారు.

అమ్మవారి సేవలో మాజీ సీజే

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని శనివారం సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి మీఎస్ ఠాకూర్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆయనకు ఏఈఓ రమేష్, సూపరింటెండెంట్ శేషగిరి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

రజకులను హేళన చేయడం దుర్మార్గం

తిరుపతి కల్చరల్: టీడీపీ నేతలు రజకులను హేళనగా మాట్లాడడం దుర్మార్గమని, తమ జోలికొస్తే రాజకీయ సమాధి తప్పదని రాజీవ్ గాంధీ రజక సహకార సంఘం అధ్యక్షుడు బొమ్మగుంట రవి హెచ్చరించారు. ఆయన శనివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. అవినీతి కేసులో చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయితే టీడీపీ నాయకులు బెంగళూరులో ధర్నా చేసి రజకులను దూషించడం సిగ్గుచేటన్నారు.

చిత్రలేఖనం పోటీలకు విశేష స్పందన

తిరుపతి కల్చరల్: చిన్నారుల్లోని సృజనాత్మకతను వెలికి తీసి చిత్రకళపై ఆసక్తిని పెంపొందించేందుకు శ్రీకళాక్షేత్రం, తిరుపతి బాలోత్సవం, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ సంయుక్తంగా శనివారం నిర్వహించిన చిత్రలేఖనం పోటీలకు విశేష స్పందన లభించింది. శ్రీరామచంద్ర పుష్కరిణిలో సాగిన పోటీల్లో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారికి సర్టిఫికెట్లు అందజేశారు. విజేతలకు ప్రశంసా పత్రం, జ్ఞాపికలు అందజేసి అభినందించారు.

తిరుచ్చిపై కల్యాణ వెంకన్న అభయం

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలో వెలసిన కల్యాణ వెంకటేశ్వర స్వామి శనివారం తిరుచ్చి వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. ఉదయం కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు కల్యాణోత్సవం చేశారు. సాయంత్రం ఊంజల్ సేవ చేపట్టారు. అనంతరం తిరుచ్చిపై ఆశీనులై నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు.

యాదవులకు సముచిత స్థానం

తిరుపతి కల్చరల్: తిరుపతి రాజకీయాల్లో యాదవ సామాజిక వర్గానికి రాజకీయంగా ప్రాధాన్యత కల్పించిన ఘనత ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డికి దక్కుతుందని అఖిల భారత యాదవ మహాసభ జాతీయ అధ్యక్షుడు బుసగాని లక్ష్మయ్య తెలిపారు. ఆయన శనివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసుయాదవ్, తులసీ యాదవ్, రమేష్ యాదవ్, సురేష్ యాదవ్, భరణి యాదవ్, వెంకటముని, అనిల్ పాల్గొన్నారు.


టీడీపీ నేతలు క్షమాపణ చెప్పాలి

తిరుపతి కల్చరల్: చంద్రబాబు నాయుడుకు రిమాండ్‌కు విధించడంపై నిరసనలు తెలిపే టీడీపీ నేతలు రజకులను దూషిస్తూ వ్యాఖ్యలు చేయడం విడ్డూరమని, వారు తక్షణం క్షమాపణ చెప్పాలని ఏపీ రజక సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కినపల్లి లక్ష్మయ్య డిమాండ్ చేశారు. ఆయన శనివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఏపీ రజక సేవా సంఘ నేతలు దాము, శివయ్య, రణధీర్‌పురం ఉప సర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, హరినాథ్, గుణశేఖర్, సుబ్రమణ్యం, మురళి పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల వితరణ

తిరుపతి కల్చరల్: క్రెడాయ్ తిరుపతి చాప్టర్ మహిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం లీలామహల్ వద్ద మట్టి వినాయక విగ్రహాలను వితరణ చేశారు. క్రెడాయ్ అధ్యక్షుడు రాంప్రసాద్, మహిళా విభాగం కో ఆర్డినేటర్ కీర్తన, కార్యదర్శి రాజేష్ బాబు, ఉపాధ్యక్షుడు ప్రభాకర్, కోశాధికారి నరసింహారెడ్డి, మహిళా విభాగం సభ్యులు జ్యోతి, బిందు, రాజేశ్వరి, హరిణి పాల్గొన్నారు.

కాస్ట్ అకౌంటెంట్స్ చాప్టర్ చైర్మన్‌గా పార్థసారథి



తిరుపతి కల్చరల్: కాస్ట్ అకౌంటెంట్స్ చాప్టర్ చైర్మన్‌గా డాక్టర్ పార్థసారథి ఆల్ల ఎంపికయ్యారు. శనివారం జరిగిన కాస్ట్ అకౌంటెంట్స్ చాప్టర్ తిరుపతి కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీని ఎంపిక చేశారు. వైస్ చైర్మన్‌గా వి.గురప్ప నాయుడు, కార్యదర్శిగా కె.పూర్ణచంద్రరావు, సహాయ కార్యదర్శిగా షేక్ ముస్తాక్, కోశాధిగా సి.చైతన్య కుమార్‌రెడ్డి, జాయింట్ కోశాధికారిగా కె.రాధారాణి ఎంపికయ్యారు. పార్థసారథి కాస్ట్ అకౌంటెంట్‌గా ప్రాక్టీస్ చేస్తూ ముంబయికి చెందిన మార్కెట్ లీఫ్ అనే కంపెనీకి డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.

ఎమ్మెల్యే పెళ్లి కానుక పంపిణీ

పాకాల: మండలంలోని శంఖంపల్లికి చెందిన నూతన వధూవరులు రాజేష్, సుప్రియ, వాణి, రాజేష్, సురేఖ, ప్రకాష్, లోకేశ్వరి, రాజ్‌కుమార్‌కు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పెళ్లి కానుక పంపించారు. వాటిని శనివారం వైఎస్సార్‌సీపీ నేంద్రగుంట డివిజన్ అధ్యక్షుడు గుండ్లూరి సురేష్, మోహన్ నాయుడు, బాలకృష్ణమనాయుడు, శివకుమార్, ప్రభాకర్, ఐయప్ప ఆచారి అందజేశారు.

వీధి వ్యాపారులకు గొడుగుల అందజేత

తిరుపతి కల్చరల్: పలువురు వీధి వ్యాపారులకు శనివారం తిరుపతి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మునికృష్ణనాయుడు ఉచితంగా గొడుగులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తిరుపతి నగరంలోని గాంధీ రోడ్డు, రైల్వేస్టేషన్, ఎస్‌వీ.నగర్‌లోని నిరుపేద వీధి వ్యాపారులకు గొడుగులు ఇచ్చామన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింటు **గాలి శ్రీనివాసులు నాయుడు తండ్రి గోవిందనాయుడు డి.నెం.20-3-4/2ఎ, శివ జ్యోతి నగర్, తిరుపతి** నందు స్థిరనివాసం కలిగి ఉంటున్నారు.

సదరు గాలి శ్రీనివాసులు నాయుడు ఈ క్రింద తెలిపిన స్థిరాస్థిని కొనదలచి దాని ప్రస్తుత యజమాని యం.శ్రీనివాసరాజు తండ్రి యం.వెంకట్రామరాజు, సూరపరాజుపల్లె, కోడూరు మండలం పూర్వపు కడప జిల్లా నందు స్థిర నివాసియైన శ్రీనివాసరాజు గారితో బేర సారాలు నెరుపుచున్నాడు. సదరు శ్రీనివాసరాజు క్రింద తెలిపిన స్థిరాస్థిని విక్రయ పత్రం నెం.2316/2012 తేది. 25.05.2012 విక్రయించుకొని సదరు తేది నుండి స్వాధీన అనుభవములో ఉంటున్నాడు.

ఈ క్రింద తెలిపిన స్థిరాస్థిపై పైనుదహరించిన యం.శ్రీనివాసరాజుకు తప్ప, మరి ఎవ్వరికైనా హక్కు, స్వాధీన అనుభవము, అడుమానములు ఉన్నఎడల వారి వద్ద గల పత్రములతో ఈ క్రింద తెలిపిన అడ్రసు నందు ఈ బహిరంగ ప్రకటన వెలువడిన 15 పని దినములలోపు కలిసి తెలుపగలరు. ఆపై బడిన తరువాత ఈ క్రింద తెలిపిన స్థిరాస్థిపై ఎలాంటి అభ్యంతరాలు లేవని భావించి నా క్లయింటు గాలి శ్రీనివాసులు నాయుడు ఈ క్రింది తెలిపిన స్థిరాస్థిని కొనుటకు సదరు యం. శ్రీనివాసరాజుతో విక్రయ లావాదేవీలు జరుపుదురు.

కావున సదరు యం.శ్రీనివాసరాజు ఈ క్రింది తెలిపిన స్థిరాస్థిని అమ్ముటలో ఎవరికి ఎలాంటి అభ్యంతరాలు లేవని భావించవలసియున్నది.

ఆస్థి వివరం:

తిరుపతి జిల్లా పూర్వపు చిత్తూరు జిల్లా, తిరుపతి రూరల్ సబ్ డిస్ట్రిక్ట్, తిరుపతి రూరల్ మండలం, అవిలాల గ్రామ లెక్కదాఖలా సర్వే నెం. 355/1బి1, పూరా విస్తీర్ణం 0.97 1/2 సెంట్లు అందు నుంచి 200 అడుగుల రోడ్డు విస్తరణకు గాను గవర్నమెంటు వారు అక్విజెషన్ ద్వారా తీసుకొన్న విస్తీర్ణం పోను మిగిలిన విస్తీర్ణం 0.66 3/4 సెంట్లు ఈ క్రింద తెలిపిన హద్దుల మధ్యన **తూర్పు:** సదరు సర్వే నెం. 355/1బి1 నందు 0.50 సెంట్లు భూమి ఇ.వెంకటేశ్వర్లు గారిది, **పడమర:** ఎస్.శ్రీదేవి భూమి సర్వే నెం.355/1బి1 విస్తీర్ణం 0.22 1/4 సెంట్లు, **ఉత్తరం:** సర్వే నెం.472 అవిలాల గ్రామంలోని భూములు, **దక్షిణం:** 200 అడుగుల బెంగళూరు - నాయుడు పేట హైవే (వీటి మధ్య పూర్తి విస్తీర్ణం 0.66 3/4 సెంట్లు భూమి శ్రీనివాసరాజు తండ్రి ఎం.వెంకట్రమరాజు)

ఎస్.నిరంజన్ బాబుజి, శ్రీమతి ఉషశ్రీ, అడ్వకేట్స్,
ప్లాట్ నెం.84, 85, గృహలక్ష్మి లేఅవుట్, గోపీక్రిష్ణ అయిల్ మిల్ ప్రక్కన,
వేదాంతపురం గ్రామం, అవిలాల పోస్టు, తిరుపతి రూరల్ మండల్,
చిత్తూరు జిల్లా. సెల్: 9440078996

RBI లైసెన్స్ NO. UBD AP.563P
ది తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
స్థాపితం: 1918
రిజిస్టర్డు కార్యాలయము: 23, జి.కార్ వీధి, తిరుపతి-517501
ఫోన్: 0877-6640634, 0877-2225159
Email:tcbl.tirupati@gmail.com

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 8 (1) క్రింద జారీచేయబడిన

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(వైకుంఠపురం బ్రాంచి)

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 (SARFAESI Act 2002) క్రింద ది తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, తిరుపతి వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకం దారు సదరు చట్టము నందలి సెక్షన్ 13(2) రూల్ 3 ప్రకారము ఋణగ్రహీత అయిన **శ్రీమతి ఏ.నాగరాణి, భార్య.ఏ.రఘు, డోర్ నెం:19-3-2జి/ఈ8, అంబేద్కర్ లా కాలేజ్, రేణిగుంట రోడ్డు, తిరుపతి-517 101,** వారికి తేది:14.07.2023న డిమాండ్ నోటీస్ జారీ చేస్తూ స్థిరాస్తి తనఖా రుణఖాతా **ML నెం.8951** క్రింద ఋణబాకీ మొత్తము (తేది:16.06.2023 నాటికి) రూ.14,72,563/- (పద్నాలుగు లక్షల డెబ్బై రెండు వేల ఐదు వందల అరవై మూడు రూపాయిలు మాత్రము) వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలతో సహా సదరు నోటీసు అందిన 60దినములలోగా చెల్లించవలసినదిగా కోరియున్నారు.

ఋణగ్రహీత సదరు ఋణ బాకీ మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కనుక ఇందుమూలముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా. ఈ క్రింద కనబరచిన ఋణగ్రహీత/తనఖాదారుని స్థిరాస్తిని సదరు చట్టము నందలి సెక్షన్ 13(4) లో చదువదగు రూల్ 8(1) ననుసరించి ఈ దినము అనగా **తేది:16.09.2023 న(శనివారము)** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు స్వాధీనము చేసుకొన్నారు.

ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించడం ఏమనగా క్రిందకనబరిచిన తనఖాలోని స్థిరాస్తికి సంబంధించి ఎవ్వరు గాని ఎటువంటి లావాదేవీలు జరుపరాదు. ఒక వేళ అట్లు జరిపినను అవి ఋణ గ్రహీత చెల్లించవలసిన ఋణ బాకీ **రూ.14,72,563/- (పద్నాలుగు లక్షల డెబ్బై రెండు వేల ఐదు వందల అరవై మూడు రూపాయిలు మాత్రము)** వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీల మొత్తముపై ది తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, తిరుపతి వారికి గల అధీనమునకు (చార్జి) లోబడి వుంటాయి.

సదరు చట్టము నందలి సెక్షన్ 13(8) ననుసరించి నిర్దేశిత కాల వ్యవధిలోగా సదరు ఋణ బాకీ మొత్తమును తిరిగి చెల్లించి తనఖాలోని స్థిరాస్తిని విడిపించుకొనుటకు గల అవకాశమును ఋణగ్రహీత దృష్టికి తేవడమైనది.

తనఖాలోని స్థిరాస్తి వివరములు

చిత్తూరు డి. శ్రీ బాలాజీ ఆర్.డి, తిరుపతి, సబ్-డిస్ట్రిక్ట్, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి టౌన్, మునిసిపల్ 19వ వార్డ్ కు చేరిన రేణిగుంట రోడ్డు లోపలి ప్రాంతంలోని రెసిడెన్షియల్ ఏరియాలో సర్వే నెంబర్.3/2సి/2ఈ2 రూలో, డోర్ నెంబర్:19-3-2జి/ఈ8, (అస్సెస్మెంట్ నెం.1012040408) గల ఆర్.సి.సి ఇంటికి వివరములు: **ఇంటి విస్తీర్ణము:** తూర్పు-పడమర:అడుగులు 26.6/మీటర్లు 8.08,ఉత్తరం-దక్షిణం: అడుగులు 18.0 /మీటర్లు 5.48 స్థలం:53 చదరపు.గజాలు (Sq.yards) **గ్రౌండ్ ఫ్లోర్:** తూర్పు - పడమర: అడుగులు 26.6 /మీటర్లు 8.08,ఉత్తరం-దక్షిణం:అడుగులు 14.0/ మీటర్లు 4.27, **ఫస్ట్ ఫ్లోర్:**తూర్పు-పడమర :అడుగులు 26.6 /మీటర్లు 8.08, ఉత్తరం- దక్షిణం : అడుగులు 14.0/మీటర్లు 4.27, **సెకండ్ ఫ్లోర్ :** తూర్పు-పడమర: అడుగులు 26.6 /మీటర్లు 8.08, ఉత్తరం-దక్షిణం: అడుగులు 14.0/మీటర్లు 4.27, **ఇంటిహద్దులు:** తూర్పు: ఐత్తవత్సలం గారి ఇల్లు, పడమర:20" వైడ్ రోడ్డు, ఉత్తరం: మునిసిపల్ కాలువ, దక్షిణం:సుభద్ర గారి ఇల్లు, **బిల్డింగ్ ఏరియా :**477 చదరపు అడుగులు (sq.ft).

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 8 (1) క్రింద జారీచేయబడిన

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(ప్రధాన కార్యాలయం బ్రాంచి)

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 (SARFAESI Act 2002) క్రింద ది తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, తిరుపతి వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టము నందలి సెక్షన్ 13(2) రూల్ 3 ప్రకారము ఋణగ్రహీత అయిన శ్రీ సి.వరప్రసాద్ **MNo.63850/A, తండ్రి. జి.శ్రీరాములు నాయుడు, డోర్ నెం.3-7-248,248/ఏ, బెస్త వీధి, తిరుపతి-517 501,** వారికి తేది:12.07.2023 న డిమాండ్ నోటీస్ జారీ చేస్తూ స్థిరాస్తి తనఖా రుణఖాతా **ML నెం.21259** క్రింద **ఋణబాకీ మొత్తము (తేది:20.06.2023 నాటికి)** రూ.11,78,949/- (పదకొండు లక్షల డెబ్బైఎనిమిది వేల తొమ్మిది వందల నలభై తొమ్మిది మాత్రము) వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలతో సహా సదరు నోటీసు అందిన **60 దినములలోగా** చెల్లించవలసినదిగా కోరియున్నారు.

ఋణగ్రహీత సదరు ఋణ బాకీ మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కనుక ఇందుమూలముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా. ఈ క్రింద కనబరచిన ఋణగ్రహీత/తనఖాదారుని స్థిరాస్తిని సదరు చట్టము నందలి సెక్షన్ 13(4) లో చదువదగు రూల్ 8(1) ననుసరించి ఈ దినము అనగా **తేది:16.09.2023 న(శనివారము)** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు స్వాధీనము చేసుకొన్నారు.

ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించడం ఏమనగా క్రింద కనబరిచిన తనఖాలోని స్థిరాస్తికి సంబంధించి ఎవ్వరుగాని ఎటువంటి లావాదేవీలు జరుపరాదు. ఒక వేళ అట్లు జరిపినను అవి ఋణగ్రహీత చెల్లించవలసిన ఋణ బాకీ **రూ.11,78,949/-** వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీల మొత్తముపై ది తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, తిరుపతి వారికి గల అధీనమునకు(చార్జి) లోబడి వుంటాయి.

సదరు చట్టము నందలి సెక్షన్ 13(8) ననుసరించి నిర్దేశిత కాల వ్యవధిలోగా సదరు ఋణ బాకీ మొత్తమును తిరిగి చెల్లించి తనఖాలోని స్థిరాస్తిని విడిపించుకొనుటకు గల అవకాశమును ఋణగ్రహీత దృష్టికి తేవడమైనది.

తనఖాలోని స్థిరాస్తి వివరములు

చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ ఆర్-డిస్ట్రిక్ట్, తిరుపతి సబ్ డి, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి టౌన్ మునిసిపల్ 3వ వార్డుకు చేరిన బెస్త వీధిలో, టౌన్ సర్వే నెం.1716లో, మునిసిపల్ అస్సెస్మెంటు నెం.1012014472, డోర్ నెం.3-7-248గా గల స్థిరాస్తికి హద్దులు, కొలతల వివరములు: **ఇంటి విస్తీర్ణము :** తూర్పు-పడమర: అడుగులు 19'-3" కు మీటర్లు (5.86), ఉత్తరం-దక్షిణం:అడుగులు 35'-0" కు మీటర్లు(10.66), 38'-6"(11.76) స్థలం: చదరపు.గజాలు 78.60(Sq.yards),**ఆర్.సి.సి.గ్రౌండ్ ఫ్లోర్:** తూర్పు-పడమర:19'-3" అడుగులు లేక (5.86),మీటర్లు., ఉత్తరం- దక్షిణం:36'-9" అడుగులు లేక (11.20), మీటర్లు., **ఆర్.సి.సి.గ్రౌండ్ ఫస్ట్ ఫ్లోర్:** తూర్పు-పడమర: 19'-3" అడుగులు లేక (5.86),మీటర్లు., ఉత్తరం-దక్షిణం:36'-9"అడుగులు లేక (11.20), మీటర్లు., **హద్దులు :** తూర్పు:డోర్ నెం.3-7-247 గల ఇల్లు, పడమర: డోర్ నెం.3-7-249 గల ఇల్లు, ఉత్తరం:సందుదారి, దక్షిణం:8(ఎనిమిది)అడుగుల వెడల్పు గల రోడ్డు, **బిల్డింగ్ ఏరియా :**1414.86 చదరపు అడుగులు (sq.ft).

తేది: 16.09.2023
ప్రదేశము: తిరుపతి

సం/- **అధీకృత అధికారి**
ది తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, తిరుపతి